# 73వ వార వారం పూల వారం కార్యక్రమం విజయవంతం





**పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మార్పీఎస్ కో.ఇంచార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ**

**తెలుగు జ్యోతి ఆగస్ట్ 23:**

బంజారాహిల్స్ మహనీయుల చౌరస్తాలో నిర్వహిస్తున్న వార వారం పూలవారం కార్యక్రమం 73వ వారానికి విజయవంతంగా చేరుకుంది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నుంచి ముఖ్య అతిథులుగా మారయ్య, అల్లూరి లక్ష్మీపతి రాజు గారు హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహపరిచారు. వారితో పాటు ఎమ్మార్పీఎస్ నాయకుడు, ముషీరాబాద్ ఇన్‌చార్జ్ రామకృష్ణ అన్నగారు, గాయత్రీల్స్ నుంచి గోవర్ధన్ గారు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్మిక సోదరులు హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దూరపల్లి రమేష్ గారు, దూరపల్లి సురేష్ మాదిగ గారు, కమిటీ చైర్మన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రతి వారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కార్మిక సోదరుల ఐక్యతకు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు వేదికగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు. 73వ వారపు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, నాయకులు, కమిటీ సభ్యులు, కార్మిక సోదరులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని ఎమ్మార్పీఎస్ నాయకుడు, జూబ్లీహిల్స్ కో ఇన్‌చార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ గారు పేర్కొన్నారు.

# ?పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు 56వ జన్మదినోత్సవం వైభవంగా నిర్వహణ....





**హరిత హారంలా సాగిన వేడుకలు: మొక్కలు నాటి పర్యావరణ ప్రేమను చాటుకున్న ప్రజాప్రతినిధులు...**

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 23 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పల్లా కొండలరావు 56 వ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు.ఆదివారం సాయంత్రం పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యాలయంలో కమలా మొక్కను గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్ నాటగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొబ్బరి మొక్కను పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్ మాట్లాడుతూ పల్లా కొండలరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ తన తండ్రి పల్లా రామకోటయ్య పేరుతో నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం కార్యదర్శి బండి శ్రీనివాసరావు,చలమల హరికిషన్ రావు, వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, బోయినపల్లి లక్ష్మి, పల్లెప్రపంచం సభ్యులు మార్కపుడి బ్రహ్మం, కొండేటి గోపి, కొండేటి వశిష్ట, వజ్రాల అనురాధ, వడ్డే రమాదేవి, వడ్డే కావ్య,జస్విక్, మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో ఘనంగా పకోడా హబ్ ప్రారంభం.





**పకోడా హబ్‌లో వేడివేడిగా... క్రిస్పీగా... స్పైసీగా... రుచికరమైన స్నాక్స్! మాదాపూర్‌లో పకోడా హబ్‌ను ప్రారంభించిన సినీనటుడు వెంకట్**

**తెలుగు జ్యోతి హైదరాబాద్ ఆగస్టు 22.హైదరాబాద్:**

ఫుడ్ లవర్స్‌కు సరికొత్త రుచులను పరిచయం చేస్తూ మాదాపూర్‌లో మరో ప్రత్యేకమైన ఫుడ్ డెస్టినేషన్ అందుబాటులోకి వచ్చింది. వేడివేడిగా తయారుచేసి, కరకరలాడే క్రిస్పీ టెక్స్చర్‌తో పాటు మసాలా, స్పైసీ ఫ్లేవర్స్‌తో నోరూరించే వంటకాలను అందించే పకోడా హబ్ రెస్టారెంట్ తాజాగా ప్రారంభమైంది. దుర్గం చెరువు మెట్రో స్టేషన్ కింద, మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను ఆదివారం సినీనటుడు వెంకట్ ప్రారంభించారు.పకోడా హబ్‌లో ప్రతి బైట్‌లోనూ క్రిస్పీ టెక్స్చర్, మసాలా ఫ్లేవర్, స్పైసీ టచ్ ఉండేలా ప్రత్యేకంగా మెనూను రూపొందించినట్లు సినీనటుడు వెంకట్ తెలిపారు. ఫ్రెష్ పదార్థాలను ఉపయోగించి, ఆర్డర్ చేసిన వెంటనే వేడివేడిగా తయారు చేసి సర్వ్ చేయడం రెస్టారెంట్ ప్రత్యేకత అన్నారు. బయటకు గోల్డెన్ క్రిస్పీగా, లోపల జ్యూసీగా ఉండేలా తయారు చేసే స్టార్టర్స్ ఫుడ్ లవర్స్‌ను తప్పకుండా ఆకట్టుకుంటాయని చెప్పారు.పకోడా హబ్ నిర్వాహకులు శరత్ చంద్ర మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతూ వేడివేడి స్నాక్స్ ఆస్వాదించాలనుకునే వారికి పకోడా హబ్ మంచి ఎంపికగా నిలుస్తుందని తెలిపారు. సాధారణ స్నాక్స్‌కు భిన్నంగా స్పైసీ, ట్యాంగీ, క్రిస్పీ ఫ్లేవర్స్‌తో ప్రత్యేకమైన రుచిని అందించడమే తమ లక్ష్యమన్నారు.ఇక్కడి మెనూలో చికెన్ పకోడా, పనీర్ 65, మష్రూమ్ పకోడా, క్రీమీ చికెన్, లూస్ ప్రాన్స్ వంటి నోరూరించే వంటకాలతో పాటు మరెన్నో స్పెషల్ స్నాక్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా వేడివేడిగా... కరకరలాడే క్రిస్పీ బైట్స్... ఘుమఘుమలాడే మసాలా... సరైన స్పైసీ కిక్ కలిసిన ఈ వంటకాలు ఫుడ్ లవర్స్‌కు కొత్త టేస్ట్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నాయని అన్నారు. ఒక్కసారి టేస్ట్ చేస్తే మరోసారి రావాలనిపించేలా "క్రిస్పీ బైట్... స్పైసీ కిక్... ఫుల్ టేస్ట్" పకోడా హబ్ ప్రత్యేకతగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. మాదాపూర్‌లో స్నాక్స్ ప్రియులకు కొత్త రుచుల గమ్యస్థానంగా పకోడా హబ్ నిలవనుంది.

# కొండాపూర్‌లో ఘనంగా చిరంజీవి వాస్క్యులర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం





**తెలుగు జ్యోతి ఆగస్ట్ 23హైదరాబాద్:**

కొండాపూర్‌లోని ఏఎంబీ మాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చిరంజీవి వాస్క్యులర్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ప్రముఖులు, ఆసుపత్రి నిర్వాహకులు, సిబ్బంది మరియు ఆహ్వానితులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రి సేవలను ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, ఆధునిక చికిత్సా విధానాలను అతిథులకు వివరించారు.ప్రత్యేకంగా వెరికోస్ వెయిన్స్ సమస్యలకు ఆధునిక Glue Therapy చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చికిత్సలో కోతలు, కుట్లు లేకుండా, తక్కువ ఇబ్బందితో వెరికోస్ వెయిన్స్‌కు చికిత్స అందించే సదుపాయం ఉందని పేర్కొన్నారు.వాస్క్యులర్ సంబంధిత సమస్యలతో పాటు వివిధ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను ఒకే చోట అందించేందుకు ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి ప్రతినిధులు వెల్లడించారు. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆసుపత్రి అందుబాటులో ఉండటంతో వాస్క్యులర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.




# ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ముచ్చెర్ల యువకుడు దుర్మరణం!...

**రామకృష్ణాపురం వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదం కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు...**

**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 23 తెలుగు జ్యోతి ప్రతినిధి :**



ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.రామకృష్ణాపురం గ్రామం సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కామేపల్లి మండలం ముచ్చెర్ల గ్రామానికి చెందిన జాని అనే యువకుడు తన మోటార్ సైకిల్‌పై పనుల నిమిత్తం ప్రయాణిస్తుండగా రామకృష్ణాపురం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో తీవ్ర గాయాలపాలైన జాని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న చింతకాని పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు (ఏ వాహనం ఢీకొట్టింది, ఎలా జరిగింది) ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఎస్ఐ నరేష్ వెల్లడించారు. యువకుడి అకాల మరణంతో ముచ్చెర్ల గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# తోగార్పల్లి గ్రామ కీ,శే, ఎర్రోళ్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన నాయకులు.




**తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, డాక్టరేట్ అవార్డు గ్రహీత ,డీ ప్రేమానందం.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 23 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, తోగరపల్లి గ్రామానికి చెందిన కీ,శే, ఎర్రోళ్ల లక్ష్మయ్య( దశదినకర్మ,) జ్ఞాపకార్థ కూటమి ఈరోజు వారి స్వంత గ్రామమైన తోగర్పల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటం వద్ద నివాళులర్పించిన నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, మరియు రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, డాక్టరేట్ అవార్డు గ్రహీత ,డీ ప్రేమానందం , మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్, జె వరుణ్ రామరాజు, న్యాయవాది తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# ఇంద్రకరణ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.






**తెలుగు జ్యోతి 23 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,కంది మండలం ఇంద్ర కరణ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు . ప్రతి కుటుంబానికి సొంతం ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేద ప్రజల ఆత్మగౌరవారికి ప్రత్యేకత ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చర్యల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్ , కంది మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొగులయ్య, మోతిలాల్ నాయక్ ,సర్పంచ్ శంకర్ రాజు ,ఉపసర్పంచ్ కొన్యాల లావణ్య రాజేందర్ రెడ్డి ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో నందారం కుటుంబానికి పెరుగుతున్న ఆదరణ.. కాలనీల అభివృద్ధికి కొత్త ఊపు





**అమీన్‌పూర్, ఆగస్టు 23 (తెలుగు జ్యోతి): మన్నె ప్రసాద్**

లక్ష్మీ సాయి మెడోస్ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి ఘన విజయం నందారం నరసింహా గౌడ్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్న నూతన అధ్యక్షుడు మల్లికార్జున హిల్స్‌లో వినాయక మండపం ప్రారంభం.. రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు నందారం కుటుంబం సేవలను కొనియాడుతున్న కాలనీవాసులు బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీల్లో నందారం కుటుంబానికి ప్రజల నుంచి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం, కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజలతో నిరంతరం మమేకమై ఉండటం వంటి అంశాలు నందారం కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. తాజాగా లక్ష్మీ సాయి మెడోస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం, అనంతరం నందారం నరసింహ గౌడ్‌ను కలిసి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్ అసోసియేషన్ ఎన్నికల్లో రామకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో నూతన అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. కాలనీ వాసులు ఆయనపై విశ్వాసం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో కాలనీ సభ్యులు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. విజయం అనంతరం రామకృష్ణారెడ్డి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ నూతన అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడిగా తనపై కాలనీ వాసులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరినీ కలుపుకుని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాలనీ వాసుల నమ్మకం, సహకారంతోనే తనకు ఈ ఘన విజయం లభించిందన్నారు. నందారం నరసింహ గౌడ్ ఆశీస్సులు తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించాయని తెలిపారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, లక్ష్మీ సాయి మెడోస్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, భద్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, కాలనీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.

**ప్రజల మధ్యే నందారం కుటుంబం**

బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లికార్జున హిల్స్ ఫేస్-1లో కూడా నందారం కుటుంబం ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించింది. నందారం రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాలనీవాసులతో కలిసి నందారం నరసింహ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం నందారం రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కాలనీవాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నందారం నరసింహ గౌడ్, కాలనీవాసులు కలిసి కేక్ కట్ చేసి రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ఆత్మీయంగా మమేకమైన నందారం నరసింహ గౌడ్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**"కాలనీల అభివృద్ధే మా లక్ష్యం"**

ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో గ్రామ పంచాయతీగా, ఆ తర్వాత మున్సిపాలిటీగా, ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చినా ప్రజలతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం మాత్రం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, భద్రత తదితర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చని, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

**నందారం బ్రదర్స్‌పై కాలనీవాసుల ప్రశంసలు**

మల్లికార్జున హిల్స్ ఫేస్-1 కాలనీవాసులు మాట్లాడుతూ..



రమేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని సొంత ఖర్చులతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలతో కలిసి పండుగలు నిర్వహించడం, కాలనీ సమస్యలపై స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా నందారం నరసింహ గౌడ్ కాలనీలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాల సమయంలో అందుబాటులో ఉండే నాయకత్వం కావాలని, అదే విధంగా నందారం కుటుంబం ప్రజలతో కలిసి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలో కాలనీలు విస్తరిస్తున్న కొద్దీ ప్రజా సమస్యలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పనిచేసే నాయకత్వం అవసరమని, అందుకు నందారం కుటుంబం చొరవ చూపుతుండటం సానుకూల పరిణామమని కాలనీవాసులు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో కాలనీల అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 ఘన విజయం

**తెలుగు జ్యోతి ఆగస్ట్ 23 హైదరాబాద్:**

వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 ఘనంగా, విజయవంతంగా ముగిసింది. దేశ, విదేశాలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు అద్భుతమైన పోరాట పటిమ, క్రమశిక్షణ, నైపుణ్యాన్ని కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిర్వాహకులు అభినందించి అవార్డులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, తైక్వాండో




నిపుణులు, కోచ్‌లు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తైక్వాండో క్రీడకు మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు యువ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఈ ఛాంపియన్‌షిప్ ప్రధాన లక్ష్యమని




నిర్వాహకులు తెలిపారు. వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 విజయవంతంగా నిర్వహించడంపై నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి పోటీలను నిర్వహించి తైక్వాండో క్రీడకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో ఇంకుడు గుంత ఏర్పాటు




**కొత్తూరు, ఆగస్టు 23 (తెలుగు జ్యోతి):**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంకుడు గుంతను ముందుగా ఏర్పాటు చేసిన పాఠశాలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేస్తామని కమిషనర్ ప్రకటించడంతో లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల సహకారంతో ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి పరిశీలించి, పాఠశాల యాజమాన్యం చేపట్టిన నీటి సంరక్షణ చర్యలను అభినందించారు. అనంతరం లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌కు గుర్తింపుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రూ.100.15 కోట్లతో విద్యా విప్లవానికి శ్రీకారం..



**మూడు ప్రతిష్ఠాత్మక పాఠశాలల నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శంకుస్థాపన**

**విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**అమీన్‌పూర్, ఆగస్టు 23: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యారంగ సమగ్ర అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అమీన్‌పూర్, బీరంగూడ ప్రాంతాల్లో మొత్తం రూ.100.15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మూడు పాఠశాలల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శంకుస్థాపన చేశారు. అమీన్‌పూర్ డివిజన్‌లోని డబుల్ బెడ్రూం ఇళ్ల సమీపంలో రూ.49.15 కోట్లతో నిర్మించనున్న పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే నవ్య రోడ్డు--రూపశ్రీ కౌంటీ ఎదురుగా రూ.33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పాఠశాల భవన నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.18 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా ఒకేసారి పాఠశాలల నిర్మాణాల కోసం రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు సకల మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే ఈ పాఠశాలల నిర్మాణం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అత్యాధునిక వసతులతో పాఠశాలలు అందుబాటులోకి వస్తే స్థానిక విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ సుధాకర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, మాజీ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రాజు గౌడ్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, ఇతర ముఖ్య నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# మహా రక్తదాన శిబిరం నిర్వహించిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంగమ్






**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 23**

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ పార్కులోని వినాయకుని మండపంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సమక్షంలో ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో మహా రక్తదాన శిబిరం, హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ సభ్యులను అభినందిస్తూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ఒక కుటుంబం బాగుంటుందన్నారు అనారోగ్యంతో ఉన్నవారికి సమయానికి రక్తం అందక ఎంతోమంది మరణిస్తున్నారని ఇలాంటి రక్తదానం వలన కొంతమందినైనా కాపాడుకోవచ్చు అని తెలిపారు. రక్తదాన శిబిరంలో సుమారుగా 130 మంది రక్తదానం చేయడం చాలా సంతోషకరమన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన ఆదిత్య రక్తదాన సెంటర్ వారికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన హోల్ స్టిక్ హాస్పిటల్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు . మేము గత కొంతకాలంగా ఇంటర్నేషనల్ వైశ్య రేషన్ ద్వారా ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు రక్తదాన శిబిరాలు ఎవరికైనా ఏదైనా ఆపద ఉంటే వారికి సహాయం చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని తెలిపారు. మేము చేసే ప్రతి పనికి అండగా ఉంటూన్నవారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శనగల ధనరాజు యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగనాయప్రసాద్ ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు చిట్టు మల్ల అజయ్ కుమార్, సెక్రటరీ సంతోష్ కుమార్, కోశాధికారి భార్గవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై.సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ సంపత్ కుమార్, రాంబాబు, కల్చరల్ కమిటీ ప్రెసిడెంట్ సప్తగిరి, జాయింట్స్ భరత్ కుమార్ ,పవన్ కుమార్, కల్చరల్ కమిటీ చైర్మన్ సురేష్ కుమార్, విజయ్ కుమార్, పి ఆర్ ఓ హరికృష్ణ, కమిటీ చైర్మన్ పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న







**"ప్రజల కష్టాలే నా కష్టాలు" అంటూ సమస్యల పరిష్కారానికి పోరాటం.. ప్రభుత్వాన్ని నిలదీస్తున్న మల్లన్న**


**తెలంగాణ:**

పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. తెలంగాణ నలుమూలల నుంచి ఆయన కార్యాలయానికి వస్తున్న ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని విని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, పేదల హక్కుల కోసం తన వంతు పోరాటం చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాలనే అంశాలపై మల్లన్న తన గళాన్ని వినిపిస్తున్నారని చెబుతున్నారు. "ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావిస్తాను.. పేదవాడికి న్యాయం జరిగే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాను" అనే ధోరణితో ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నారని ఆయన అభిమానులు అంటున్నారు. ప్రభుత్వం పరిష్కరించాల్సిన ప్రజా సమస్యలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా రాజకీయ నాయకత్వం అంటే ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను వినడమేనని మల్లన్న తన కార్యకలాపాల ద్వారా చూపిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు, బీసీలు, బడుగు బలహీన వర్గాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ సమన్యాయం జరిగేలా పరిపాలన అందిస్తామని మల్లన్న వర్గాలు చెబుతున్నాయి. "పదవి కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం" అనే నినాదంతో మల్లన్న మరింత బలంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పేదలు, బీసీ వర్గాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో హైడ్రా--సీఎంసీ సంయుక్త ఆపరేషన్

**కూలే ప్రమాదం ఉన్న మరో ఏడంతస్తుల భవనం తొలగింపు**
**శనివారం కూలిన భవనం పక్కనే ఉన్న మరో భవనానికి తీవ్ర నష్టం**
**ఎలాంటి అనుమతులు లేకుండా 50 గజాల్లో ఏడంతస్తుల నిర్మాణం చేసినట్లు అధికారులు వెల్లడి**
**పక్కనే ఉన్న భవనాలకు ముప్పు లేకుండా భారీ యంత్రాలతో అత్యంత జాగ్రత్తగా కూల్చివేత**
**ప్రమాదం దృష్ట్యా స్టెర్లింగ్ వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్ వాసుల ఖాళీ**
**పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు**

**తెలుగుజ్యోతి, గచ్చిబౌలి ఆగష్టు 23:**





రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో హైడ్రా--సీఎంసీ సంయుక్తంగా కూల్చివేత చర్యలు చేపట్టింది. శనివారం ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలిన ఘటనలో పక్కనే ఉన్న మరో ఏడంతస్తుల భవనం తీవ్రంగా దెబ్బతింది. దీంతో ఆ భవనం కూడా ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని సీఎంసీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో భవనాన్ని తొలగించాలని సీఎంసీ అధికారులు హైడ్రాను కోరడంతో ఆదివారం కూల్చివేత పనులు ప్రారంభించారు. భవనాల మధ్య ఏమాత్రం ఖాళీ లేకపోవడంతో పక్కనున్న నిర్మాణాలకు నష్టం కలగకుండా 'బాహుబలి' భారీ యంత్రంతో అత్యంత జాగ్రత్తగా భవనాన్ని తొలగిస్తున్నారు. ఽఇప్పటికే ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సమీపంలోని స్టెర్లింగ్ వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్ నివాసితులను ఖాళీ చేయించారు. భవనం తొలగింపు ప్రాంతంలోకి ప్రజలు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం సాజిద్‌కు చెందిన భవనం కూలిపోవడంతో జయదర్శిని అపార్ట్‌మెంట్ సీ బ్లాక్ కూడా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు ఆంజనేయనగర్‌లో కేవలం 50 గజాల స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా వరుసగా పేకమేడల్లా ఏడంతస్తుల భవనాలు నిర్మించడం ఇప్పుడు ప్రమాదకరంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదకర భవనాలను గుర్తించి, అవసరమైన చోట హైడ్రా సీఎంసీ సంయుక్తంగా చర్యలు చేపడుతున్నాయి.

## బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస నియోజకవర్గనికి సంబంధించి ఆమదాలవలస మండలశీలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో పాల్గొన్నా మాజీ స్పీకర్ శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు గురుగుబెల్లి ప్రభాకర్ ను పరామర్శించారు. ప్రభాకర్ అన్నయ్య ప్రసాద్ ఇటీవల మృతి చెందారు ఆ కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా కొర్లకోట గ్రామానికి చెందిన సువ్వరి అప్పన్న ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని తమ్మినేని సీతారాం పరామర్శించారు. బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బలిజ గూడెం వందన బిరంజిత్ ల వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు.



**పట్నా మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్.**
**మామిళ్ళ రాజేందర్ ( టి ఎన్ జి ఓ) రాష్ట్ర మాజీ అధ్యక్షులు.**

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 23 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,పోతిరెడ్డి పల్లె చౌరస్తా (పిఎస్ఆర్ గార్డెన్ లో) కొండాపూర్ మండలం, గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ (ఎం పీ టీ సీ )సభ్యులు బలిజ గూడెం అనితబినగేష్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, వారి కూతురు, బి వందనబిరంజిత్ ల వివాహ వేడుక కు హాజరైన పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా (డి సి సి బి) వైస్ చైర్మన్, మరియు , డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, ఎన్ బిక్షపతి, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్, ఏం విటల్ కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, పి పాండురంగం మాజీ సర్పంచ్ ,పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మల్లేశం యాదవ్, రాజు గౌడ్, వెంకటేశం ముదిరాజ్, లింగమయ్య, గొడుగు రాములు, మల్లేశం యాదవ్,ఏ దేవేందర్ మల్కాపూర్ పెద్దచెరువు మాజీ చైర్మన్, సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుమ్మడిదల టోల్ గేట్ సమీపంలోని( జి ఎస్ ఎన్ గార్డెన్) లో జరుగుతున్న వివాహ వేడుకకు హాజరుకానున్న మాజీ మంత్రి టి హరీష్ రావు.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 23 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,గుమ్మడిదల ,తేదీ 24 ఆగస్టు 2026న ఉదయం 11.00. గంటలకు మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గుమ్మడిదల టోల్ గేట్ సమీపంలోని జిఎస్ఎన్ గార్డెన్ లో జరుగుతున్న వివాహ వేడుకకు హాజరు అవుతున్నారని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు, తెలియజేశారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరుకాగలరని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

